RNI NO: APTEL/2013/50066




ప్రపంచ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మంది ఈ-మెయిల్ చందాదారులు కలిగిన ఏకైక పత్రిక www.punnami.in

స్థాపితం : 2008

# పున్నమి

తెలుగు దిన పత్రిక




NELLORE I AMARAVATHI I TIRUPATI I KURNOOL I ANANTHAPURAM I TADEPALLIGUDEM I VISHAKAPATNAM I KADAPA I HYDERABAD I KARIMNAGAR I NIZAMABAD I NALGONDA I MAHBUBNAGAR I KHAMMAM I

నెల్లూరు సంపుటి : 13 సంచిక : 249 ఎడిటర్ : సర్వేపల్లి కోటేశ్వరరావు 13-5-2026 , బుధవారం పేజీలు: : 8 వెల : రూ.1-00

# ఒంగోలు లో నెల్లూరు "గలాసు" మళ్లీ పగిలింది

## అజయ్ కి వ్యతిరేకంగా ఇన్చార్జిలు బాయ్ కాట్.. అజయ్ పై అధిష్టానం నిషేధం చర్యలు??

జయప్రతాప్ రెడ్డి, నెల్లూరు బ్యూరో (మే పున్నమి) మంగళవారం ఒంగోలు లో జరిగిన నెల్లూరు జిల్లా జనసేన సమావేశంలో వర్గ విభేదాలు భగ్గుమని ఒక వర్గం సమావేశాన్ని బహిష్కరించే పరిస్థితి నెలకొంది. వర్గాలు వద్దని సభ్యత్వాల నమోదు సమయంలో యమ్ యల్ ఎ బొల్లి శెట్టి శ్రీనివాస్ హెచ్చరించారు. ఇన్చార్జి లను కాదని వ్యవహరిస్తే బహిష్కరణ తప్పదని అంటూ జిల్లా పర్యటన ముగింపులో నెల్లూరు జనసేన ఒకే త్రాటి మీద ఉందని చెప్పి మూడు నెలలు కాకముందే ఒంగోలులో నెల్లూరు జనసేన వర్గాలు కారాలు మిరియాలు నూరుకున్నాయి. ప్రోటోకాల్ ఉల్లంఘిసుస్తూ వేదిక మీదకు ఎవరంటే వారు రాకూడదని ఒక వర్గం హెచ్చరించగా, అంతా నా ఇష్టం ఒక్కొక్కరి సంగతి తేలుస్తాను అంటూ మరొక వర్గ నేత హుకుం జారీ చేయడంతో, ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని కావలి, ఉదయగిరి ఇన్చార్జిలు మినహా అందరూ సమావేశంను బహిష్కరించారు. గత రెండేళ్లుగా పార్టీ కి జిల్లా అధ్యక్షుడు ని నియమించుకోలేని దుస్థితిలో ఉన్న జనసేన ఈ సంఘటనతో అవాక్కయింది. దీంతో ఒంగోలు వేదిక మీద కావలి ఇన్చార్జి సుధాకర్ ఉదయగిరి ఇంచార్జ్ వెంకటేశ్వర్లు మాత్రమే మిగిలిపోయారు.

బహిష్కరణ చేసిన వర్గం జరిగిన సంఘటన పార్టీ అధిష్టానం దృష్టికి వెంటనే తీసుకు పోవడంతో అధిష్టానం కూడా నిస్సహాయ స్థితిని వ్యక్తం చేసింది. జిల్లా కేంద్రంలో అధికార పదవి పొందిన వ్యక్తులు తమ స్వార్ధ ప్రయోజనాలకి తప్ప జిల్లాలో క్యాడర్ అభివృద్ధికి పార్టీ పటిష్టకు ఏ మాత్రం సాయపడిన సంఘటనలేదని ఒక వర్గం అధిష్టానానికి ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో జిల్లా అధ్యక్ష పదవి పై ఆశలు పెట్టుకున్న ఆశావాహులు పార్టీలో జరుగుతున్న సంఘటనపై తామేదో సాధించాలని వస్తే ఈ పార్టీ పరిస్థితి ఇలా ఉందంటూ తీవ్ర నిరాశకు లోనయ్యారు. అధ్యక్షు పదవి పై ఆశ పెట్టుకున్న మాజీ తెలుగుదేశం నేత బోరున విలిపించినా కంటి నుండి చుక్కనీరు కూడా రాలేకపోవడం విశేషమే. ఆ పదవి కోసం ఇప్పటికే ఎంతో డబ్బు ఖర్చు పెట్టినా ప్రయోజనం లేదని పాత పార్టీ తెలుగుదేశం ను నమ్ముకున్నా బాగుండేదని వాపోయారు..సమన్వయం చేసే బాధ్యతలు తీసుకున్న బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం తీరుపై కూడా జనసేన పాత కాపులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఆది నుండి పార్టీలో మెగా అభిమానులుగా ఉంటున్న వారిని గౌరవించే విధంగా ఆయన ప్రసంగం లేకుండా పోయిందని ఆయన పాత వైసిపి పార్టీ లో విధంగా ఏకపక్ష ప్రసంగంతో హెచ్చరించినట్టుగా ఉందని కూడా విమర్శలు వెల్లువెత్తాయి. సమన్వయం , పెద్దరికం,సర్దుబాటు ధోరణి బాలినేనిలో లేకుండా పోయిందని ఆరోపిస్తున్నారు. ఏదో శుభం జరుగుతుంది అని ఒంగోలు పోయిన జనసేన నేతలకి నిరాశే మిగిలింది. ఇక సమావేశానికి హాజరైన సంఖ్యను పరిశీలిస్తే



ఒంగోలు వాళ్లతో పోలిస్తే నెల్లూరు పరిస్థితి దారుణంగా ఉందని ఆ పార్టీ నేతలే పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో నాదెండ్ల, నాగబాబు వర్గాలుగా గీతలు గీసుకుని జిల్లా కేంద్రంలో నేతలు వ్యవహరిస్తున్న తీరు క్షేత్రస్థాయిలో అభిమానులను ఆందోళనకి గురిచేస్తోంది. గతంలో ఆత్మకూరు నెల్లూరులో బాహాబాహీకి తలపడిన విధంగా సోమవారం నాడు ఒంగోలులో ఉదయగిరి కార్యకర్తపై దాడి జరిగినట్లుగా సమాచారం. నెల్లూరు జిల్లా వ్యవహారాలను చక్కదిద్దే బాధ్యత పవన్ ఎవరికి కేటాయిస్తారు అనేది సస్పెన్స్.రెండు మూడు రోజుల్లో జిల్లా అధ్యక్షుడిని నియమిస్తారని వస్తున్న ప్రచారాల మధ్య ఒంగోలు సమావేశం ఆ నియామకం మళ్లీ వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాగా ఒంగోలు సమావేశం రసాభాస కు టిడ్కో ఛైర్మన్ అజయ్ బాధ్యుడిగా భావిస్తూ జిల్లాలో జరిగే పార్టీ సమావేశాలలో హాజరు కావద్దని అధిష్టానం ఆదేశించినట్లు సమాచారం.




హైదరాబాద్, మే 12: రబీ వరి కొనుగోళ్లపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. మధ్యంతర గోదాములకు క్వింటాల్‌కు రూ.17 హ్యాండ్లింగ్ ఛార్జీలు, వరి అన్‌లోడింగ్ హమాలీ ఛార్జీలు రూ.6.50 నుంచి రూ.8.50కి పెంచింది. కొనుగోలు కేంద్రాల నుంచి గోదాములు, మిల్లులకు వేగంగా ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా వరి కొనుగోళ్లకు అంతరాయం లేకుండా కొనసాగించాలని ప్రభుత్వం ఆదేశించింది. రబీ 2025-26 సీజన్‌కు ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నాయి.

ఈరోజు(మంగళవారం) జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, వాకిటి శ్రీహరి, సీఎస్ రామకృష్ణరావు హాజరయ్యారు. అన్ని జిల్లాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురవుతున్న సమస్యలు, జిల్లాల్లో ఉన్న పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ల నుంచి సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కొన్ని ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం సేకరణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకూడదన్నారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చూడాలని సూచించారు. లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# రైతులు పీఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు: మంత్రి నాదెండ్ల

విజయవాడ: రైతులు వచ్చే సీజన్‌లో వరిలో పీఆర్ 126, 1010 రకాలను సాగు చేయొద్దని రైతులకు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సాధారణంగా నూకల శాతం 25 శాతం లోపు ఉండాలని.. ఈ 2 రకాల్లో 56 శాతానికి మించి వస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. వైకాపా హయాంలో వ్యవస్థల నిర్వీర్యంతో సాగుదారులు పడిన కష్టాలను గుర్తించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోందని గణాంకాలతో సహా వివరించారు. వైకాపా ప్రభుత్వంతో పోలిస్తే ఈసారి 57 శాతం అదనంగా, గత ఏడాదితో పోలిస్తే 18 శాతం అదనంగా ధాన్యం సేకరించామన్నారు. ఇప్పటివరకు 19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి తెలిపారు. ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11,550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో ఇంధన సరఫరాపై ప్రభుత్వం నిరంతరం సమీక్ష నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని వారానికి కాకుండా నాలుగు రోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామన్నారు.

# విద్యార్థుల కష్టాన్ని, కలలను బీజేపీ ప్రభుత్వం కాలరాసింది: రాహుల్ గాంధీ

ప్రశ్నాపత్రం లీక్ కారణంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని లక్షల మంది కష్టాన్ని, కలల్ని బీజేపీ ప్రభుత్వం ఛిద్రం చేసిందని విమర్శించారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాదని, యువత భవిష్యత్తును కాలరాసే నేరమని ఆరోపించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో రాహుల్ గాంధీ ఓ ట్వీట్ చేశారు దేశవ్యాప్తంగా 22 లక్షల మందికి పైగా విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల త్యాగాలు, ఎన్నో కుటుంబాల ఆశలు ఈ అవినీతి పాలన వల్ల నాశనమయ్యాయని రాహుల్ గాంధీ అన్నారు. కొంతమంది తండ్రులు అప్పులు చేశారని, తల్లులు తమ నగలు అమ్మారని, లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివారని, అయితే పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా వ్యవస్థలో అవినీతి వారికి శాపంలా మారాయని విమర్శించారు. ప్రతిసారి పేపర్ మాఫియా తప్పించుకుంటోందని, నిజాయతీగా చదివిన విద్యార్థులే శిక్ష అనుభవిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు 'కష్టం కాదు.. డబ్బు, పరిచయాలే భవిష్యత్తును నిర్ణయిస్తే విద్యకు అర్థమేంటి? ప్రధాని చెప్పే అమృత కాలం దేశ యువతకు విష కాలంగా




మారింది' అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు . విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, పరీక్షల నిర్వహణలో కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# 'ఏపీ, తెలంగాణ అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలి'


హైదరాబాద్: ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో నిర్ణయించారు. హైదరాబాద్‌లో జరిగిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశంలో ఇరు రాష్ట్రాల ఈఎన్‌సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల వినియోగానికి కేఆర్ఎంబీ అనుమతించింది. తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల వినియోగానికి అంగీకారం తెలిపింది. ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని సమావేశంలో తెలంగాణ అధికారులు కేఆర్ఎంబీ దృష్టికి తీసుకెళ్లారు.



పున్నమి

# పొలాల్లో మద్యం సీసాల బెడద -- రైతులకు, పశువులకు ప్రమాదం





నారాయణ పేట జిల్లా (పున్నమి ప్రతినిధి) మే 10 కున్సి గ్రామంలో కొంతమంది వ్యక్తులు రాత్రి వేళల్లో పొలాల్లోకి వెళ్లి మద్యం సేవించి ఖాళీ సీసాలను అక్కడే పగలగొడుతున్న ఘటనలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.పొలాల్లో ఇలా గాజు సీసాలు పగలగొట్టడం వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, అలాగే ఎద్దులు మరియు ఇతర పశువులకు ప్రమాదం ఏర్పడుతోంది. గాజు ముక్కలు కాళ్లకు గుచ్చుకునే అవకాశం ఉండటంతో గాయాలు అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకంగా పశువులు పొలాల్లో తిరిగే సమయంలో గాజు ముక్కల వల్ల గాయపడే ప్రమాదం ఎక్కువగా ఉందని గ్రామ రైతులు చెబుతున్నారు. అలాగే పొలాల పరిశుభ్రత కూడా దెబ్బతింటోందని పేర్కొన్నారు.

ఈ ఘటనల నేపథ్యంలో కృష్ణ మండలం కున్సి గ్రామంలో రాత్రి సమయంలో పోలీసులు ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించాలని గ్రామ రైతులు కోరడం జరిగింది. పొలాల్లో మద్యం సేవించి సీసాలు పగలగొట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం



నారాయణ పేట జిల్లా (పున్నమి ప్రతినిధి) మే 12 క్రిష్ణ మండలంలోని కున్సి గ్రామంలో మంగళవారం 10 వ వార్డ్ లో నూతన డ్రైనేజీ వ్యవస్థకు గ్రామ సర్పంచ్ మ్యకల్ సురేష్ శ్రీకారం చుట్టారు ఎన్నికల హామీలు భాగంగా ప్రతి వాడకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి గ్రామ అభివృద్ధికి శ్రీకారం చూడుతమని అన్నారు డ్రైనేజీ వ్యవస్థతో పాటు రాబోయే రోజుల్లో గ్రామాలలో సిసి రోడ్లు అలాగే గ్రామ అభివృద్ధి కావాల్సిన అన్ని పనులు చేయడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని సర్పంచ్ తెలియజేశారు అందులో భాగంగానే మంగళవారం నూతన డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు ప్రజలు తనపై నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పరి రమేష్ ఐ రామ్ చందర్ మ్యకల్ రామ్ చందర్ శరణ్ గౌడ్ జయప్ప గౌడ్ బీరప్ప మహదేవ్ సాయిబాన్న వినోద్ శ్రీనివాస్ సిద్రం అంజప్ప నగప్పా పల్డొడి శరణప్ప సిద్దప్ప మాస్టర్ భీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపునకు లారీలను సిద్ధం చేయాలి

పున్నమి మే 12, 2026-నిర్మల్:గంజాల్ టోల్‌ప్లాజా వద్ద కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ



రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వరి, మొక్కజొన్న ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండలం గంజాల్ టోల్‌ప్లాజా వద్ద లారీల సేకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు.టోల్‌ప్లాజా మీదుగా వెళ్తున్న ఖాళీ లారీలను గుర్తించి, వాటిని ధాన్యం రవాణాకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీ డ్రైవర్లు, యజమానులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని వివరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పెరగకుండా వెంటనే వాహనాలను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.అనంతరం మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామ రహదారి వద్ద లారీల సేకరణ తీరును పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. లారీల సేకరణ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించాలని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందికి టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.వాహనాలను ఆపిన వెంటనే సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమున్న కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యాన్నీ సహించబోమని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్లు సంతోష్, సరిత, శ్రీనివాస్, రెవెన్యూ, రవాణా, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల దాహాన్ని తీర్చిన ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ, నల్ల మల్ల రంజిత్



ఖమ్మం, మే 12 (పున్నమి జిల్లా ఇంచార్జి)వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికుల దాహాన్ని తీర్చేందుకు ఖమ్మంలో స్థానిక పాత బస్ స్టాండ్ దగ్గర నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని 500 మంది ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. మండుటెండల్లో ప్రయాణికులకు ఉపశమనం కలిగించేలా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నందమూరి బాలయ్య అభిమాన సంఘం నాయకుడు నల్లమల్ల రంజిత్ ని , అలాగే పాల్గొన్న ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు నందమూరి బాలయ్య అభిమానులు మధు, తారక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా ప్రయాణం... ప్రాణాలతో చెలగాటం!

## యువతలో హెల్మెట్ వినియోగంపై అవగాహన లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

పున్నమి న్యూస్ ప్రతినిధి 12 మే 2026

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ :

రాష్ట్ర వ్యాప్తంగా టూ వీలర్‌పై ప్రయాణించే వారిలో సుమారు 90 శాతం మంది హెల్మెట్ ధరించకుండా రోడ్లపైకి వస్తున్నట్లు ట్రాఫిక్ అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలిసినా చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం పెరుగుతోంది. ముఖ్యంగా యువతలో హెల్మెట్ వినియోగంపై అవగాహన లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.ప్రతి రోజు రాష్ట్రంలోని ప్రధాన రహదారులపై వందలాది ప్రమాదాలు చోటుచేసుకుంటుండగా, వాటిలో అధిక శాతం తలకు తీవ్ర గాయాల కారణంగానే మరణాలు సంభవిస్తున్నాయని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. కేవలం ఒక హెల్మెట్ ప్రాణాలను కాపాడగలదని అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నా చాలామంది పట్టించుకోవడం లేదు.హెల్మెట్ లేకుండా బైక్ నడపడం కేవలం ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘన మాత్రమే కాదు, కుటుంబ సభ్యుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమేనని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.

# “పశువుల దొంగల బీభత్సం “

యాదాద్రి భువనగిరి జిల్లా (పున్నమి ప్రతినిధి)భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం చోటుచేసుకుంది. గోదా సత్యనారాయణ, చింతల వెంకటేష్ అనే రైతులకు చెందిన పాడి పశువులను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.ఇప్పటికే గత పదిహేను రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన గోదా రమేష్ అనే రైతు పశువులను కూడా దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన గ్రామస్తుల్లో భయాందోళనలు కలిగిస్తోంది.వరుసగా జరుగుతున్న పశువుల దొంగతనాలపై గ్రామస్తులు పోలీసుల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచి, దొంగలను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు మరియు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి:జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



పున్నమి మే 12, 2026-నిర్మల్:- వేసవి శిబిరాలతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం, పట్టణంలోని జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్, పిల్లలతో ముచ్చటించి వారి వివరాలు, జీవిత లక్ష్యాలు ఏంటో అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సమ్మర్ క్యాంప్ కి రావాలని చెప్పారు. సమ్మర్ క్యాంపులో ఆటలు, పాటలు, యోగ, డ్యాన్స్, ఇతర అంశాల్లో శిక్షణ ఇస్తారని వివరించారు. పిల్లలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వేసవి శిబిరాలతో పిల్లల నైపుణ్యాల పెరుగుదలతో పాటు, వారిలో దాగి ఉన్న ప్రతిభ బయట పడుతుందన్నారు. ఉపాధ్యాయులు, శిక్షకులు, వేసవి శిబిరాలకు వచ్చే విద్యార్థులకు అన్ని విషయాలు చక్కగా నేర్పించాలని వివరించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.పదవ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ, అందరూ ఖచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తారని, అధైర్య పడవద్దని ప్రోత్సహించారు. ఆయా సబ్జెక్టులు శ్రద్ధగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్న ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. వారి భయాలు, సందేహాలు తొలగించి, వారిని ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలుగకూడదు.



పున్నమి మే 12, 2026-నిర్మల్:-రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.

మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మంగళవారం, సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తదితర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, మొక్కజొన్న, వరి పంటల కొనుగోలులో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హమాలీలు, గన్ని సంచులు, ధాన్యం తరలింపునకు లారీలు, ధాన్యం నిల్వ చేయడానికి తగిన స్థలాల కొరత లేకుండా చూడాలన్నారు. ధాన్యం సరఫరాకు అవసరమైతే లారీలతో పాటుగా ట్రాక్టర్లను కూడా వినియోగించుకోవాలన్నారు. ధాన్యం తరలింపుకు సంబంధించి లారీల కాంట్రాక్టర్లు అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియకు అవసరమైతే స్థానిక హమాలీలను నియమించుకోవాలని పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే వారికి రశీదులు ఇవ్వాలన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు తమ పంటలు నష్టపోకుండా చూడాలన్నారు. వాతావరణ సమాచారం ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్లందరూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగితే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుంచి ఈ వీసీలో పాల్గొన్నారు.వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మొక్కజొన్న, వరి పంటల కొనుగోలు సాఫీగా పూర్తి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం పెంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి అన్లోడింగ్ పాయింట్ లు దగ్గర్లో ఉంటే ట్రాక్టర్ల ద్వారా ధాన్యం సంచులు తరలించే విధంగా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సంచులు నిల్వ ఉంచరాదని పేర్కొన్నారు. ధాన్యం తూకం, తరలింపులో ఎట్టి పరిస్థితుల్లో రైతుల నుంచి డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు. ఈ వీసీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, డిఎం మార్క్ ఫెడ్ మహేష్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం మేడిపల్లిలో దయనీయ పరిస్థితి

## నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

## మేడిపల్లి గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన పలు భవనాలు శిధిలావస్థలు..

పున్నమి న్యూస్ ప్రతినిధి 12 మే 2026 యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన పలు భవనాలు ప్రస్తుతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురై శిధిలావస్థకు




చేరుకున్నాయి. ప్రజలకు ఉపయోగపడాల్సిన ఈ భవనాలు ఇప్పుడు పాడుబడిన గోడలు, విరిగిపోయిన తలుపులు, చెత్తాచెదారంతో నిండిపోయి ప్రమాదకరంగా మారాయి.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్మించిన ఈ భవనాలు సరైన సంరక్షణ లేక సంవత్సరాలుగా మూతపడిపోయాయి. కొన్ని భవనాల్లో పైకప్పులు ఊడిపోవడం, గోడలు పగిలిపోవడం, కిటికీలు దెబ్బతినడం వల్ల ఎప్పుడు కూలిపోతాయో అన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొమ్ముతో నిర్మించబడినవే అయినప్పటికీ, వాటి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా ఈ భవనాలు ఉపయోగంలో లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారే ప్రమాదం కూడా ఉందని స్థానికులు చెబుతున్నారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన కార్యాలయాలు, సంఘ భవనాలు, పాఠశాల గదులు లేదా ఇతర ప్రజా అవసరాలకు ఈ భవనాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పాడైపోయిన భవనాలను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.శిధిలావస్థలో ఉన్న భవనాలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి

నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను ప్రజా అవసరాలకు వినియోగించాలి

భవనాల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

ప్రమాదకరంగా మారిన భవనాలను పరిశీలించి భద్రత కల్పించాలి

నినాదాలు:“ప్రజల సొమ్ముతో నిర్మించిన భవనాలను కాపాడండి”

“నిర్లక్ష్యానికి చెక్ పెట్టండి -- ప్రభుత్వ ఆస్తులను రక్షించండి”

“శిధిల భవనాలకు పునర్జీవం ఇవ్వండి”

పున్నమి

# తోకగుట్ట గంగమ్మకు వైభవోపేతంగా భక్తి శ్రద్ధలతో పూజలు పొంగళ్ళు

పున్నమి ప్రతినిధి ,రామచంద్రాపురం

రామచంద్రాపురం మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తోక గుట్టలో వెలసిన గ్రామదేవత తోకగుట్ట గంగమ్మకు వైభవోపేతంగా ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి తమ మొక్కులు చెల్లించుకున్నారు ముందుగా గ్రామస్తులు ప్రతి ఇంటికి ఒక పొంగళ్ళు చొప్పున మహిళలు ఊరేగింపుగా అమ్మవారి దేవాలయం చేరుకుని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగళ్ళు పెట్టారు అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ పూలతో విశేషంగా అలరించి అంబలి నైవేద్యం బలి నివేదనలతో తమ మొక్కులు తీర్చుకున్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి యేటా తిరుపతి లోని తాతయ్య గుంట గంగమ్మ జాతర ను పురస్కరించుకుని మా గ్రామదేవత తోకగుట్ట గంగమ్మతల్లికి మా గ్రామంలో అందరూ కుల మతాలకతీతంగా పార్టీలకతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ



కార్యక్రమంలో శ్యామ్ సుందర్ రెడ్డి, తంజావూరు మధు, మనోహర్ రెడ్డి, సింగ్ హరీష్, తంజావూరు సునీల్, పెనుగొండ రాజశేఖర్, పెనుగొండ వీరభద్ర, మనోహర్, తంజావూరు రవి, వెంకటేష్ నాడారు, మనోహర్ నాడారు, ధనశేఖర్ నాడారు, బాదూరు వంశీబాల, ఠాగూర్ మహేష్, మహిళలు నీలమ్మ, సునీత,మునెమ్మ ,లక్ష్మమ్మ, గీత ,కోటమ్మ,లత, నదియా, కావ్య, దివ్య, తేజ,రూప,కళ, మౌనిక తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి సమస్యపై ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లిన .. లంక లితీష్...



కొత్త బోరు ప్రారంభించిన మహాకూటమి నాయకులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సహకారంతో పున్నమి న్యూస్ ప్రతినిధి మే మైలవరం ఎన్టీఆర్ జిల్లా ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం, మైలవరం లోని చిన్న హరిజనవాడ సమీపంలో వేసవి దృష్ట్యా త్రాగునీటి కొరత లేకుండా అదనపు బోరును ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ నాయకులు తాగునీటి సమస్యను పరిష్కమిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన చిన్న హరిజనవాడ ప్రజలు ఈ కార్యక్రమంలో మైలవరం మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు పసుపులేటి రేణుక పట్టణ కార్యదర్శి వేముల అంకరాజు తెలుగుదేశం పార్టీ నాయకులు బుడిపూడి వెంకట్రావు మద్దినేని శ్రీను గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి రఫీ పాల్గొన్నారు

## వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మైలవరం శాఖ గ్రంధాలయం నందు విద్యార్థుని, విద్యార్థులకు వెంకటనారాయణ గారప్రాథమిక

పున్నమి న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా మే మైలవరం

పాఠశాల ఉపాధ్యాయులు రామాయణం మహాభారతం, పురాణాలపై అవగాహన మరియు క్రీడలు అనే అంశాలు బోధించడం జరిగింది.తెలుగులో రామాయణం మరియు మహాభాగవతం అత్యంత పవిత్రమైన మరియు ప్రజాదారణ పొందిన గ్రంథాలని వీటి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వివరించడం జరిగింది. తదుపరి క్రీడా కార్యకలాపాలు గురించి వివరించడం జరిగింది. క్రీడలు శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి, క్రమశిక్షణకు ఎంత దోహదపడతాయని వివరించడం జరిగింది.తదుపరి కథలు



చదివించి చెప్పించడమైనది.చెస్, క్యారమ్స్ ఆటలు ఆడించడమైనది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. నాగర్జున రాంబాబు రాజేం ద్రప్రసాద్ అహ్మద్ జమలయ్య

# ఎన్టీఆర్ జిల్లా మైలవరం...



పున్నమి న్యూస్ ప్రతినిధి మే గొల్లపూడి

ఎల్ఓసిని అందజేసిన తెదేపా నేతలు. గొల్లపూడి తెలుగుదేశం కార్యాలయంలో చెక్కుల అందజేసిన తెలుగుదేశం నాయకులు

మహాకూటమి నాయకులు

లిఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూ

రల్, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సూచనల మేరకు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం ఎల్.ఓ.సిని అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వైద్య సేవలు నిమిత్తం విజయవాడ జెఎన్ఎన్యూఆర్ఎం కాలనీకి చెందిన కె.కుమారికి రూ.5 లక్షలు మంజూరయ్యాయి.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు, ఏ.ఎం.సి చైర్మన్ నర్రా వాసు గారు, తెదేపా నేత నూతులపాటి నారద గారు ఎల్.ఓ.సిని లబ్ధిదారురాలికి అందజేశారు.సకాలంలో వైద్య చికిత్సలు పొంది ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంతర్జాతీయ మొక్కల ఆరోగ్యదినోత్సవాన

## లిమొక్కలు పంపిణీ చేసిన సమాజసేవకుడు మల్లిపూడి రాజారావు

నల్లజర్ల మండలం పున్నమి ప్రతినిధి )నల్లజర్ల “సేవే మార్గం, సమాజమే దైవం” అనే నినాదంతో సమాజసేవకులు మల్లిపూడి రాజారావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నల్లజర్లలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాజారావు స్వయంగా వేప, తులసి, ఉసిరి, నిమ్మ, జామ వంటి ఔషధ, పండ్ల మొక్కలను పేదలకు, మహిళలకు ఉచితంగా అందించారు.

నల్లజర్ల మానవత అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఉనమట్ల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు సత్య కిరణ్ లకు రాజారావు తొలి మొక్కను అందజేసారు.

ప్రతీ ఇంట్లో ఒక ఔషధ మొక్క ఉంటే కుటుంబమంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఆసుపత్రికి వెళ్లే అవసరం రాకుండా వుంటారనే రాజారావు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, మొక్కల ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు.

మొక్కల పంపిణీపై విశేష స్పందన

నల్లజర్ల మండలంలోని మహిళలు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమాజసేవకుడు రాజారావు అందజేసిన మొక్కల్ని మహాత్ భాగ్యంగా స్వీకరించారు. మొక్కలు తీసుకున్న పలువురు



మాట్లాడుతూ, రాజారావు ఏటా ఇస్తున్నా మొక్కలు మా ఇంట్లో తులసి, వేప పెంచుకుంటున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఏటా మొక్కల ఆరోగ్య దినోత్సవం నాడు పంపిణీ చేస్తూ, తెగుళ్లు లేని మొక్కలే, తెగులు లేని సమాజానికి పునాదిగా రాజారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు. పున్నమి రిపోర్టర్ కొండేపూడి గోపీనాథ్.

# ఏపీలో ఇక 24 గంటల్లోనే వాహనాల రిజిస్ట్రేషన్



అమరావతి:.... మే 12 ( పున్నమి ప్రతినిధి ..... డాక్టర్ మంజుల గుదిమెళ్ళ )కొత్త వాహనాలకు 24 గంటల్లో శాశ్వత రిజిస్ట్రేషన్ పూర్తయ్యే విధానం అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డీలర్ వద్ద తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేసిన వాహనానికి, రవాణా అధికారులు నిర్దేశిత గడువులోగా ఆమోదం, తిరస్కరణ, అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా నమోదు వంటివి చేయాలి. ఒకవేళ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే, ఆ తర్వాత దరఖాస్తు ఆమోదం పొందినట్లే (డీమ్డ్ టు అప్రూవల్) అనే విధానం అమలు చేస్తున్నట్లు పేర్కొంది. అందుకు తగ్గట్లు ఎన్ఐసీతో సమన్వయం చేసుకొని, వాహన్ పోర్టల్లో మార్పులు చేయాలని రవాణాశాఖ కమిషనర్ను ఆదేశించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# మీ దగ్గరకొచ్చే చేనేత వస్త్రాలు కొంటాం









లి సహకార సంఘాలతో మంత్రి సవిత

లి నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించండి

లి ట్రెండ్ కు తగ్గట్లు వస్త్రాలు నేయండి

లి నేతన్నల స్కిల్ పెంచేలా శిక్షణిస్తాం

లి చేనేతల రెట్టింపు ఆదాయమే కూటమి లక్ష్యం

లి 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల వస్త్రాల విక్రయం

లి రాబోయే మహానాడులో ప్రత్యేక చేనేత స్టాళ్లు ఏర్పాటు

లి ఆప్కోకు తొలిసారి టీటీడీ ఆర్డర్

లి చేనేతల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

లి త్వరలో నేతన్న భరోసా కు శ్రీకారం : మంత్రి సవిత

అమరావతి : మే 12

(పున్నమి ప్రతినిధి డాక్టర్ మంజుల గుదిమెళ్ళ ) నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారికి ఆర్థిక మేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఇండెంట్ లో పేర్కొన్న నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించాలని, ఆ సంస్థను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నామని, ఇప్పటికే ఉచిత విద్యుత్ అందజేశామని తెలిపారు. చేనేతల ఆరోగ్య రక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని, నేతన్న భరోసా పథకం ద్వారా రూ.25 వేల ఆర్థిక సాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో మంత్రి సవిత సోమవారం భేటీ అయ్యారు. చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలు, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేతల బాగుకోరే ప్రభుత్వం తమదన్నారు. చేనేత కళాకారులు కాలరు ఎగరేసేలా బతకాలన్నది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. 365 రోజులూ చేనేతలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల అమ్మకాలు చేశామన్నారు. ఆప్కో షో రూమ్ ల్లో అమ్మకాలు పెంచడానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా నేతన్నల కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామని, నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడవే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు.

రాబోయే మహానాడులో చేనేత ఎగ్జిబిషన్ ఏర్పాటు

చేనేత అమ్మకాలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సోషల్ మీడియాలో విస్తృతం ప్రచారం చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆన్ లైన్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామని, 6,770 చేనేత ఉత్పత్తులను 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఈ కామర్స్ ద్వారా విక్రయిస్తున్నామని వెల్లడించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, వాటికి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్లకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. గతేడాది నిర్వహించిన మహానాడు సహా టీటీడీ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరులో జరిగే మహానాడు సందర్భంగా చేనేత ఎగ్జిబిషన్ స్టాళ్లు ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించండి...

చేనేతలకు ఆర్థిక మేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తామన్నారు. చేనేత అధికారులు స్వయంగా సహకార సంఘాల వద్దకు వచ్చి వస్త్రాలను కొనుగోలు చేస్తారన్నారు. అధికారులు ఇచ్చిన ఇండెంట్ ను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన వస్త్రాలను, ప్రస్తుత తరం అభిరుచులకు అనుగుణంగా చేనేత వస్త్రాలను తయారు చేసి ఆప్కోకు విక్రయించాలన్నారు. ఆప్కోను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు నేతన్నలపైనా ఉందన్నారు. చేనేత రెడీ మేడ్ వస్త్రాలను తయారుచేయాలని, ఇందుకు అవసరమైన శిక్షణ అందించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడించారు.

ఆప్కోకు తొలిసారి టీటీడీ ఆర్డర్

ఆప్కో చరిత్రలో తొలిసారిగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి రూ.20 కోట్లకు పైబడి ఆర్డర్ వచ్చినట్లు మంత్రి సవిత తెలిపారు. కండువాలు, దుశ్శాలువాలు, చీరలు, దుప్పట్టాలు, బ్లౌజ్ లను టీటీడీకి అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆ వస్త్రాలపై శంకు చక్రాలతో పాటు ఓం నమో వెంకటేశాయ అని ముద్రించాలన్నారు. ఆసక్తి కలిగిన ముందుకొస్తే, టీటీడీకి వస్త్రాలను తయారు చేసే అవకాశమిస్తామని మంత్రి సవిత తెలిపారు.

చేనేత వస్త్రాలను ధరించేలా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారన్నారు. నేతన్నల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. నేతన్న భరోసా పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ, నాణ్యమైన వస్త్రాలను మాత్రమే ఆప్కో కు విక్రయించాలని స్పష్టంచేశారు. కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ, చేనేత అమ్మకాలు పెంచేలా మరిన్ని ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం వివిధ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘాల ప్రతినిధులు తీసుకొచ్చిన చేనేత వస్త్రాలను మంత్రి సవిత పరిశీలించారు. వాటి ధరలతో పాటు ఏయే ప్రాంతాల నుంచి తీసుకొచ్చారో అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉచిత విద్యుత్ పథకం అందజేసినందుకు కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రులు నారా లోకేశ్,సవితకు ధన్యవాదాలు తెలియజేశారు.

జారీచేసిన వారు : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యుల వారి కార్యాలయం

# “బలవంతపు భూ సేకరణ ఉండదు, తహసీల్దార్ లక్ష్మీ లావణ్య “

తాళ్లపూడి,తూర్పుగోదావరి జిల్లా,మే 12 (పున్నమి ప్రతినిధి) : తాళ్లపూడి మండల పరిధిలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని తహసీల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పే ఇవ్వడానికి ఆసక్తి ఉన్న రైతులు స్వచ్ఛందంగ ఆమె కోరారు.



నెల్లూరు పున్నమి

# మనుబోలు వద్ద రోడ్డు ప్రమాదం.. యువకుడు మృతి.

ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా మే 12 (పున్నమి ప్రతినిధి)నెల్లూరు నుంచి సైదాపురం వెళ్లే మార్గమధ్యలో మనుబోలు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సైదాపురంకు చెందిన కొత్తలూరు కళ్యాణ్ (23), తండ్రి చంద్రశేఖర్, నెల్లూరు నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాద తీవ్రతకు కళ్యాణ్ స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఘటన సమాచారం అందుకున్న మనుబోలు ఎస్సై శివ రాకేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విరువూరులో మొగల్ సైబల్ -- సీమా నిఖా మహోత్సవం ఘనంగా నిర్వహణ



దుత్తలూరు మే12: పున్నమి ప్రతినిధి యన్ ధనుంజయ

వరికుంటపాడు మండలం విరువూరు గ్రామంలో నిర్వహించిన మొగల్ సైబల్ -- సీమా నిఖా మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హాజరైన ప్రముఖులు నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తుల సమక్షంలో ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ శుభకార్యం ఆత్మీయ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా వధూవరులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యసంపదలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. పరస్పర ప్రేమాభిమానాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆశీర్వదించారు.

## జమ్మలపాలెం నుడా లేఔట్ కు మహర్దశ::

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి.






జలదంకి మే (పున్నమి ప్రతినిధి)జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామంలోని నుడా లేఔట్ పరిశీలన కార్యక్రమంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారు, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి గారు, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారితో కలిసి లేఔట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేఔట్ ప్లాటు కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను విన్న ఎమ్మెల్యేలు నుడా చైర్మన్ లేఔట్ కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి నాణ్యమైన మౌలిక వసతులు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే లేఔట్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, జంగిల్ క్లియరెన్స్ ఏర్పాటు వంటి అన్ని మౌలిక సదుపాయాలను నాలుగు నుండి ఐదు నెలల వ్యవధిలో పూర్తి చేసి, ఆధునిక వసతులతో కూడిన లేఔట్‌ను లబ్ధిదారులకు అందజేస్తామని పేర్కొన్నారు.

# బాబు రాకతో తీరం బ్యాలెన్స్ అయ్యేనా..

## బిఎంఆర్ హాజరుపై ఆసక్తి



జయప్రతాప్ రెడ్డి నెల్లూరు బ్యూరో (మే పున్నమి) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట పర్యటన ఖరారు కావడంతో తీర ప్రాంతంలో మరల కొత్త ఆలోచనల తాకిడి ఎక్కువైంది. మత్స్యకారులకు క్రాప్ హాలిడే ఇచ్చే కార్యక్రమాన్ని తుమ్మలపెంటలో 19వ తేదీన ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఏం జరగబోతుంది అనేది విశేషమే. రెండు నెలల క్రితం జరిగిన బోట్ల అపహరణ సంఘటన ఇప్పుడిప్పుడే మరిచిపోతున్న తరుణంలో ఏరి కోరి చంద్రబాబు పర్యటనను ఏర్పాటు చేయడం అనేది ఇక్కడ ప్రత్యేక విశేషంగా మారింది. పడవల విషయంలో నష్టపరిహారం నిర్ణయిస్తూ పంచాయతీ అయినా, బాధ్యులను పట్టుకోవడంలో పడవలను తెప్పించడంలో అధికారులు చొరవ తీసుకోలేదనే ఆవేదన మత్స్యకారులలో కొనసాగుతోంది. మత్స్యకార గ్రామాలతో మమేకమైన మస్తాన్రావుకు ఊహించని విధంగా ఈ సంఘటన ఇబ్బంది పెట్టినా,ఆయన ఎన్నో విధాలుగా తన విజ్ఞప్తులను మత్స్యకార ప్రతినిధులకు మత్స్యకారులకు తెలుపుతూ వస్తున్న క్రమంలో పడవల సంఘటన క్రమంగా మరుపుకు గురి అవుతోంది. అదేవిధంగా మత్స్యకార సంక్షేమాన్ని కాంక్షిస్తూ జిల్లాకు మంత్రి రవీంద్రను పలుమార్లు రప్పించి తమిళ జాలర్ల నుంచి రక్షించే విధంగా తీసుకుంటున్న చర్యలను జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర విస్తృతంగా తెలపడంతో మత్యకారులలో కూడా కొంత ఆగ్రహావేషాలు చల్లబడ్డాయి. అయితే ఈ సంఘటనపై జగన్మోహన్ రెడ్డి జువ్వలదిన్నెలో సభ ఏర్పాటు చేసి వెళ్లిన అనంతరం పరిణామాలు తెలుగుదేశం వర్గాలు అధ్యయనం చేశాయా లేదా అన్నది అంతుచిక్కడం లేదు. అంతర్గతంగా మత్స్యకారులలో పడవల విషయం అంతర్లీనంగా రగులుతోందన్నది బహిరంగ సత్యమే. ఈ నేపథ్యంలో చంద్రబాబు సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఎంతవరకు మేలు అన్నది పార్టీ వర్గాలు కూడా అంచనా వేయలేకపోతున్నాయి. మత్స్యకారులకు ఇచ్చే పరిహారం ప్రస్తుతం కొత్తది ఏమీ కాదు సాధారణంగా వారికి ఇస్తూ వస్తున్నదే. దీనికోసం ప్రత్యేకంగా సభ ఏర్పాటు చేసి మళ్ళీ మత్స్యకారులలో లేనిపోని అలజడి కలిగించినట్లు అవుతుందనే చర్చ జరుగుతోంది. రాజకీయాలకతీతంగా పడవల తరలింపు విషయంలో పోరాడుతామని మత్స్యకారుల కాపులు నిర్ణయించినా జగన్ సభకు భారీగానే తరలివచ్చారు. దురాయి ప్రచారం చేసినా, మత్స్య కారులు హాజరుకారని ప్రకటనలు గుప్పించినా,. తీరంలో స్పందించారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు సభకు కూడా మత్స్యకారులు అదే స్థాయిలో హాజరు కాకుండా పోయే ప్రశ్న లేకపోయినా సభలో పడవల తరలింపు విషయం బాధ్యులపై చర్యల విషయం అలజడి రేపుతోందనేది నిఘా వర్గాలు కూడా పసి కట్టాయా లేదా అన్నది ఎవరు చెప్పలేకపోతున్నారు. ఇతర ప్రాంతాల ప్రజలతో పోలిస్తే మత్స్యకారుల ది విభిన్న శైలి కావడమే కారణం. పోతే బాబు సభకి కావలి ప్రాంతనేతగా రాజ్యసభ సభ్యుడు మస్తాన్రావు జిల్లా అధ్యక్షుడిగా బీదా రవిచంద్ర హాజరు కాక తప్పదు .వారు హాజరైన సభలో మత్స్యకారుల వైఖరి ఎలా ఉంటుందనేది కూడా సందేహంగా మారింది. మరో పది రోజుల్లో కావలి వద్ద మహానాడు జరుగుతున్న తరుణంలో చంద్రబాబు రాక అనేది అవసరమా ? ప్రశాంతంగా ఉంటున్న మత్స్యకార ప్రాంతంలో సభ ఏ మేరకు అనుకూలమొ అన్నది కూడా ఆలోచించాల్సిన విషయమే. మరోపక్క వైసీపీ ఈ విషయంలో వ్యవరించే వైఖరి కూడా మత్స్యకారుల మనోభావాలను పై ఏ మేరకు అన్నది బీదా అభిమానులలో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది.పడవల తరలింపు సంఘటన నుంచి ఇప్పటి వరకు మస్తాన్ రావు తనకు ఇష్టమైన తీరం టచ్ చేసిన దాఖలాలు లేవు, క్రమంగా కోలుకుంటున్న తరుణంలో చంద్రబాబు సభ బీద ప్రజలకు ఏ మేరకు లాభమో, నష్టమో కాలం నిర్ణయించాల్సి ఉంది.

# మహాదేవ హాస్పిటల్ లో ఎల్ఓసి అందజేసిన తెదేపా నాయకులు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం పున్నమి న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా మే మైలవరం

మైలవరం పట్టణంలో మహాదేవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సగ్గుర్తి చింతయ్య ను పట్టణ తెదేపా నాయకులు పరామర్శించి గౌరవ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ గరి సిఫార్సుతో వచ్చిన ఎల్ఓసి ని హాస్పటల్ లో చింతయ్యకు టౌన్ తెదేపా నాయకులు అందజేశారు




# శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం కలగాలి



భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక ఆంజనేయస్వామి

లిహనుమాన్ జయంతి మహా కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు నాయకులు శుభాకాంక్ష

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు

వాయువ్యపుత్ర శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కొండపల్లి ఖిల్లా రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) తో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భం భక్తి, బలం, ధైర్యం కీ ప్రత్యేక అయిన శ్రీ ఆంజనేయ స్వామి మహాత్మ్యం తో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆంజనేయ భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిలిశ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం కలగాలిలి

భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక ఆంజనేయస్వామి పున్నమి న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా మే మైలవరం హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు వాయువ్యపుత్ర శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కొండపల్లి ఖిల్లా రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) గారితో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భం భక్తి, బలం, ధైర్యం కీ ప్రత్యేక అయిన శ్రీ ఆంజనేయ స్వామి మహాత్మ్యం తో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆంజనేయ భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.పాలిటీ అధ్యక్షులు శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం కలగాలి

భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక ఆంజనేయస్వామి

లిహనుమాన్ జయంతి మహా కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు నాయకులు శుభాకాంక్ష

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు వాయువ్యపుత్ర శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కొండపల్లి ఖిల్లా రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) తో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భం భక్తి, బలం, ధైర్యం కీ ప్రత్యేక అయిన శ్రీ ఆంజనేయ స్వామి మహాత్మ్యం తో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆంజనేయ భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిలిశ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం కలగాలిలి

భక్తి, బలం, ధైర్యానికి ప్రతీక ఆంజనేయస్వామి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు వాయువ్యపుత్ర శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కొండపల్లి ఖిల్లా రోడ్డు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య గారు పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయన కు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ) గారితో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భం భక్తి, బలం, ధైర్యం కీ ప్రత్యేక అయిన శ్రీ ఆంజనేయ స్వామి మహాత్మ్యం తో అందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వయంగా ఆంజనేయ భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.చెరుకుమల్లి సురేష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

## -పట్టువస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి కుటుంబం



పున్నమి ప్రతినిధి ,తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజినేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు మంగళ వారం వైభవంగా నిర్వహించారు. తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి వేడుకలకు వస్త్ర సమర్పణ చేయడం ఆనవాయితీ. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో చెవిరెడ్డితో పాటు ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు వారితో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు పులిహోర వడపప్పు పంపిణీ హనుమాన్ జయంతి ఘనంగా నిర్వహించడం

పున్నమి న్యూస్ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా మే మైలవరం కొండపల్లి బి కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిరం వద్ద షాబుఖారీ లంగర్ ఖానా ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పంపిణీ కొండపల్లి పట్టణం కొండపల్లి బీ కాలనీ వద్ద గల శ్రీ షిరిడి సాయి బాబా మందిరం వద్ద హనుమాన్ జయంతి ని గుడికి వచ్చే భక్తులకు ప్రజానీకానికి పులిహోర, వడపప్పు పంపిణీ చేశారు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షాబుఖా రి నిత్య అన్నదాన లంగర్ఖానా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు నిర్వాహకులు అల్తాఫ్ బాబా.



Printed By: Sarvepalli Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002, A.P. Edited, Printed, Published by S.Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P.
Published at 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P. Owned by S.Koteswara Rao, Printed at Vijaya Graphics, 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002. A.P.
Editor : Sarvepalli Koteswara Rao.Tele Fax : 0861-2317930, Cell : 9440275034, e-mail : punnami.news@gmail.com